క్లుప్తంగా

రేపు కాంగ్రెస్ వంటావార్పు

హన్మకొండ చౌరస్తా : ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ దశాబ్ది దగా పేరుతో ఈనెల 22న వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు డీసీసీ భవన్ వద్ద నిరసన, అశోకా జంక్షన్‌లో వంటావార్పు, అనంతరం ర్యాలీగా సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రధానమైన పది హామీలను గుర్తు చేస్తూ ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఐకమత్యంతో సమస్యల పరిష్కారం

న్యూశాయంపేట : యువత పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాలని ఐకమత్యంతో ప్రజాసమస్యలను పరిష్కంచవచ్చని మిల్లత్ రాబ్తా కమిటీ అధ్యక్షుడు, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా అన్నారు. మంగళవారం వరంగల్‌కు చెందిన సుమారు 20 మంది యువకులు ఆయనను మర్యాద పూర్వంగా కలిసి స్వచ్ఛంద కార్యక్రమాల కోసం తన వంతు కార్యక్రమాలు నిర్వహిస్తామని వాటికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

కాంగ్రెస్ నుంచి ఒకరి సస్పెన్షన్

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ పార్టీకి నష్టం చేస్తున్నాడంటూ హనుమకొండలోని రంగంపేటకు చెందిన సీనియర్ నాయకుడు వై.భాస్కర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత కాలంగా తన అనుమతి లేకుండా జనగామ జిల్లా మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డిని ఆహ్వానిస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని, జంగాకు పశ్చిమ టికెట్ వస్తేనే కాంగ్రెస్ లో ఉంటానని, లేదంటే వినయ్‌భాస్కర్‌కు సపోర్ట్ చేస్తానని వాట్సాప్, సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నందుకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

వేతనాలు పెంచాలి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలను పెంచాలని కేయూ సీఐటీయూ అధ్యక్షుడు, కార్యదర్శులు ఏ రాంచందర్, దేశిని రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చిరంజీవి ఇతర బాధ్యులతో కలిసి మంగళవారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస్‌రావును కలిసి విన్నవించి వినతిపత్రం సమర్పించారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో సీఐటీయూ నాయకులు సంఘాల రాజు, పల్లంరాజు, ఎం.శ్రీనివాస్, ఎస్‌రాజు, ఎం మధు, గాజ రాజు, డి కృష్ణ, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

నేడు ప్రకాశ్‌రావు శతజయంతి

కేయూ క్యాంపస్ : హనుమకొండకు చెందిన సీనియర్ న్యాయవాది దివంగత కొలిపాక ప్రకాశ్‌రావు శతజయంతి హనుమకొండలోని యూనివర్సిటీ న్యాయ కళాశాలలో ప్రకాశ్‌రావు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 10.30గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై పద్మజారాణి మంగళవారం తెలిపారు. సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షుడు బోయినపెల్లి వినోద్‌కుమార్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాస్‌రావు, కర్ణాటక హైకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ డాక్టర్ భాస్కర్‌రావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొంటారని తెలిపారు.

నేడు యోగా దినోత్సవం

కేయూ క్యాంపస్ : కేయూలో యోగా సెంటర్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 7 గంటలకు క్యాంపస్‌లోని స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు యోగా సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌జ్యోతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మంగళవారం తెలిపారు.ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు పాల్గొంటారని తెలిపారు.

టీడీపీ వరంగల్ పశ్చిమ ఇన్‌చార్జ్‌గా రహీం



వరంగల్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌గా హన్మకొండకు చెందిన రాష్ట్ర కార్యదర్శి ఎం డీ.రహీం నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాల మేరకు రహీంను నియమించినట్లు తెలిపారు.

ఎస్ఆర్ నగర్‌లో కార్డన్‌సెర్చ్

వరంగల్ : గ్రేటర్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లో మంగళవారం రాత్రి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనుమాముల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు ప్రతిక్షణం సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం శాంతిభద్రతల్లో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న డయల్ 100, ఈవ్ టీజింగ్, గంజాయి, గాంబ్లింగ్, షీటీమ్స్, గుట్కాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై పోగుల శ్రీకాంత్, నాయకులు మల్లయ్య, రాజశేఖర్, సత్యం, రోహేల పాల్గొన్నారు.

కాజీపేట అర్బన్ : నోట్‌బుక్స్ అందజేస్తున్న రాజు



కాజీపేట రూరల్ : ర్యాలీలో పాల్గొన్న నర్సింగరావు



కాశిబుగ్గ: దుస్తులు అందజేస్తున్న కార్పొరేటర్



ఘనంగా విద్యా దినోత్సవం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లాల్లోని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ చేపట్టారు. అలాగే పాఠశాలకు సకల సౌకర్యాలు కల్పించిన దాతలను సన్మానించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



న్యూశాయంపేట : విద్యార్థులను సన్మానిస్తున్న డీఎండబ్ల్యూఓ శ్రీను, విజిలెన్స్ అధికారి



విద్యారణ్యపురి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మడికొండలో..



హసన్‌పర్తి : రాగి జావ అందజేస్తున్న అతిథులు

జర్నలిస్టులు ఉద్యమానికి ఊపిరిపోశారు



జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నయీంనగర్ : తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని, ఉద్యమానికి ఊపిరిపోశారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. జర్నలిస్టుల కష్టసుఖాలు తనకు తెలుసన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి, కావాల్సిన సదుపాయాలను కల్పించుకోవాలన్నారు. ఐక్యంగా వస్తే ఏమైనా ఇవ్వడానికి సిద్ధమన్నారు. సొసైటీలకు కేటాయించిన స్థలాలను వెంటనే అప్పజెప్పాలని అధికారులను ఆదేశించారు. అందరూ యునిటీగా ఒక జాబితా ఇస్తే వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని మంత్రి పేర్కొన్నారు. చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ జర్నలిస్టులందరూ కలిసి ఉండాలన్నారు. వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బి.సదయ్య, కోశాధికారి బి.అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు బీఆర్ లెనిన్, జి.మధు, గడ్డం రాజిరెడ్డి, సుధాకర్, దయాసాగర్, ప్రెస్‌క్లబ్‌కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే రమేశ్

హసన్‌పర్తి: పద్మశాలి సేవా సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన పద్మశాలి సేవా సంఘం, హసన్‌పర్తి నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా బోకే అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం అరూరి మాట్లాడుతూ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈనెల 25న నూతన కమిటీని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. అనంతరం మేయర్ గుండు సుధారాణిని కమిటీ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షుడు కేదాసి రాకేష్, ప్రధానకార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షు డు పావుశెట్టి శ్రీధర్, పద్మశాలి సేవాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పిన ఎమ్మెల్యే

నయీంనగర్ : జర్నలిస్టుపై ఇటీవల జరిగిన సంఘటన నేపథ్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ క్షమాపణ చెప్పారు. మంగళవారం వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ది మాటల్లోనే అభివృద్ధి..

- కేటీఆర్ పర్యటనతో తూర్పుకు ఒరిగిందేంటి
- నిధులు కేంద్రానివి పేరు రాష్ట్రానిది
- బీజేపీ తూర్పు నేత గంట రవికుమార్

ఖిలావరంగల్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనతో తూర్పు నియోజకవర్గానికి ఒరిగింది ఏమి లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వానిది మాటల్లోనే అభివృద్ధి కానీ చేతల్లో లేదని ఆరోపిస్తూ బీజేపీ తూర్పు నేత గంట రవికుమార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కొత్తగా ఆలోచన చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యే టికెట్ సాధించుకోవడంపై పెట్టిన దృష్టి అభివృద్ధిపై లేదని ఆరోపించారు. తూర్పులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల డబ్బులు స్కూళ్లల్లో ఖర్చు చేస్తే మౌలిక వసతులైన మెరుగుపడేవన్నారు. రూ.260 కోట్ల ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) నిర్మించేందుకు పూనుకున్నారని, ఇందులో సీఎం కేసీఆర్ నిధుల నుంచి రూ.50కోట్లు మాత్రమే విడుదల చేశారని గుర్తు చేశారు. భూ బాధితులు కలెక్టరేట్ తిరుగుతున్న వారికి న్యాయం చేసేది ఎవరిని నిలదీశారు. రూ.16 కోట్లతో చేపట్టే ఉర్సు బండ్ డెవలప్‌మెంట్ నిధులు స్మార్ట్ పథకంలోనివేనని అన్నారు. బస్టాండ్ నిర్మాణానికి రూ.72 కోట్లు కుడా నిధులు వాడుతున్నారని, కుడా ఆధ్వర్యంలో చేసే అభివృద్ధి మరిచి నిర్మాణం చేయడమేంటని ప్రభుత్వ నిధులు లేవా అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు స్థలం కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.

నిట్ స్పోర్ట్స్ ఆఫీసర్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



హరి

కాజీపేట అర్బన్ : ఫిజికల్ ఎడ్యూకేషన్ ఆఫ్ ఇండియా నిట్ వరంగల్ స్పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ డీ.హరికి డాక్టర్ జీ.పీ గౌతమ్ లైఫ్‌టైమ్ అవార్డును మంగళవారం ప్రకటించింది. కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 9న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ సైన్స్ అవార్డు ప్రదానోత్సవలో హరి అవార్డును అందుకోనున్నాడు.

సంక్షిప్త వార్తలు

26 నుంచి వైద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు



ఖిలా వరంగల్: ఈనెల 26, 27, 28 తేదీల్లో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య,వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదెల్ల శరత్ పిలుపునిచ్చారు. మంగళవారం శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జరిగిన సమావేశంలో శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూల నుంచి ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇసంపెల్లి సాగర్, రమేష్,శ్రావణ్, వంశీ, సూర్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన గనిశెట్టి రాజభద్రయ్య(50) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు భూక్య మోతీలాల్‌నాయక్ స్పందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందించారు. భవిష్యత్తులో రాజభద్రయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.

60 మంది విద్యార్థులకు ప్రశంసపత్రాలు



విద్యారణ్యపురి: జిల్లా ఇంటర్ విద్య ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం డీఐఈఓ ఎ.గోపాల్ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాలలోని, ప్రైవేటు కళాశాలల్లోని విద్యార్థుల్లో ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన 60 మందికి ప్రశంసపత్రాలు అందజేశారు.

పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత

రామన్నపేట : సెయిర్ పోర్టల్ ద్వారా మొబైల్స్ పోగొట్టుకున్న సంగెం మండలానికి చెందిన రాజు, తుమ్మలకుంటకు చెందిన శ్రవణ్ ట్రాఫ్ అవుట్ చేసి పట్టుకుని మంగళవారం వారికి అప్పగించినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గతంలో కూడా 8 మొబైల్స్ ట్రాఫ్ అవుట్ చేసి బాధితులకు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు మొబైల్స్ ఫోన్ల మిస్సింగ్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సందర్భంలో మొబైల్ ఫోన్లు మిస్ అయితే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

ఖిలా వరంగల్ : వేసవి ఎండలు మండిపోతున్నాయని, సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ జగన్‌మోహన్‌చారి, కార్పొరేటర్ సిద్ధం రాజు సూచించారు. మంగళవారం వరంగల్ 39వ డివిజన్ విద్యానగర్, అంబేడ్కర్‌నగర్ కాలనీల్లో డాక్టర్ మైదం రాజు ఆధ్వర్యంలో అరుణోదయ మహిళా గ్రూపు అశోకుడు, భార్గవి, రజిత సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, డాక్టర్ కవిత, డాక్టర్ ఈశ్వర్, ఫార్మసిస్ట్ కుమార్, హౌస్ సర్జన్ డాక్టర్ అఖిల, డాక్టర్ కస్తూరి, రజిత, అస్గర్, భాష పాల్గొన్నారు.

చదువుతోపాటు సంస్కారం అవసరం



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిస్తున్న అనితారెడ్డి

హన్మకొండ అర్బన్ : పిల్లలు చదువుతో పాటు సంస్కారం అవసరం అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి కోరారు. హెల్పింగ్ సొసైటీ, రన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పేద విద్యార్థులు, మల్లికాంబ మనోవికాస కేంద్ర దివ్యాంగులు, ఒయాసిస్ అనాథ పిల్లలు, స్పందన ఆశ్రమంలోని మూగ, చెవిటి పిల్లలకు ఉచితంగా నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో రన్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శార్వాణి ప్రియాంక, శ్రీకాంత్, ఆశ్రమాల ప్రతినిధులు రామలీల, సుచరిత, చంద్రప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన విద్యార్థి సంఘాలు



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

వరంగల్ క్రైం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా నగరంలోని నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు హనుమకొండ ఏసీపీ కిరణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ హనుమకొండ, నక్కలగుట్ట ప్రాంతాల్లో నారాయణ కో–హై స్కూల్ (వైట్ హౌస్) పేరుతో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్స్ నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్లు చేసుకుంటూ విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఏసీపీని కోరారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడపాపక రాజేందర్, స్వేరో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గరల్స్ కన్వీనర్ సావిత్రి, సాయి, ప్రణయ్, రామ్ మోహన్, పాల్గొన్నారు.

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి



నిరసన చేపడుతున్న బీజేపీ నాయకులు

కాజీపేట రూరల్ : కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని బోడగుట్ట శ్మశాన వాటికను పట్టించుకొని అభివృద్ధి చేయాలని మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహ్మద్ చాంద్‌పాషా డిమాండ్ చేశారు. శ్మశానవాటికలో రెండేళ్ల క్రితం రూ.32 లక్షల నిధులతో వైకుంఠాధామానికి శంకుస్థాపన చేశారని ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టలేదని నిరసిస్తూ మంగళవారం బీజేపీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. పాలకులు, అధికారులు పట్టించుకొని శ్మశానవాటికలో వైకుంఠాధామం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని లేదంటే కాజీపేట కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, జరీనా, పుష్ప, సూర్యనారాయణ, భగవాన్ ఉపాధ్యాయ, ప్రతాప్, పద్మ, రజిత, సునిత, తదితరుపాల్గొన్నారు.

విద్యార్థినులకు బస్‌పాస్‌ల పంపిణీ



విద్యార్థినులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న మేనేజర్ బాబునాయక్

హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని బాలసదనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు ఆర్టీసీ అధికారులు ఉచిత బస్‌పాస్‌లు అందించారు. హనుమకొండ డిపో మేనేజర్ కె.బాబునాయక్ బాలికా సదనంలో సంరక్షణ, వసతి పొందుతూ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారన్నారు. వీరికి ఉచిత బస్‌పాస్‌లు అందించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. బాలికా సదనం సూపరింటెండెంట్ ఎం.కల్యాణి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాథమిక విద్యనభ్యసించే 23 మందికి బస్‌పాస్ సౌకర్యం కల్పించావని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కజాంపురం దామోదర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ సారం ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ హనుమకొండ సూపర్‌వైజర్ గౌస్ మోహినుద్దీన్, బస్‌పాస్ ఇన్‌చార్జ్ గిరి రాజయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


'ప్రైవేటు' ఫీజులను నియంత్రించాలి



ఏసీజీకి వినతిపత్రం సమర్పిస్తున్న యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్

విద్యారణ్యపురి : ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీపై డీఈఓ తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ డీఈఓ కార్యాలయం ఏసీజీ చలపతిరావుకు వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వీటిని నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి హరీష్,సహాయ కార్యదర్శి శ్రీనాథ్, నాయకులు ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హకీం నవీద్ తదితరులు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బీ 73వ వార్షికోత్సవాలను ఈనెల 25న విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హకీమ్‌నవీద్ పిలుపునిచ్చారు. సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ యూనివర్సిటీ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఐఎస్‌బీ 1951 జూన్ 25న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచనా విధానంతో సోషలిజం, శాంతి అభ్యుదయం అనే నినాదాలతో 72 ఏళ్లుగా విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రోహిత్, నాయకులు సతీష్, పూర్ణ, పవన్, హరికృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని నూతన విద్యావిధానం సంస్కరణలు అమలులోకి వస్తున్నాయని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఅయిలయ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఎంబీఏ విభాగంలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాబోధనలో ఈ–తరగతి విధానం అమలులోకి వచ్చిందన్నారు. కేవలం విద్యార్థులకు తరగతిగదికే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు, మానవీయ విలువలను పెంపొందించటం లాంటి కార్యక్రమాలు కూడా జరగుతున్నాయన్నారు.సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి హనుమంతు, స్టాఫ్‌క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ కనకయ్య, డాక్టర్ తిరుణహరిశేషు, డాక్టర్ సదాశివ్, డాక్టర్ చిర్రరాజు, తదితరులు పాల్గొన్నారు.